# 9వ పాఠము - ఇతర క్రైస్తవులు

(చివర గల ప్రశ్నలను పూర్తి చేసి మాకు తిరిగి పంపుము)

మనము మొదటి పాఠమునందు నేర్చుకొనిన ప్రకారము రక్షణపొందినప్పుడు మనము సాతాను కుటుంబం నుండి దేవుని కుటుంబమునకు మార్చబడితిమి. ప్రభువైన యేసుక్రీస్తునందు ఆత్మీయముగా నీవు ఇప్పుడు అనేక సహోదర సహోదరీలతో కూడిన నూతన కుటుంబమును కలిగి ఉన్నావు.

గత పాఠమునందు సంఘము అనగా క్రీస్తు శరీరము అని ఎట్లు చూడగలిగితిమో అట్లే ఈ పాఠమునందు ఇప్పుడు ఆత్మీయ కుటుంబముతో నీకు గల ప్రత్యేక సంబంధమును గూర్చి నేర్చుకుందాము.

క్రీస్తు శరీరము ఎట్లు ఒక వ్యక్తికి తేటయైన అవగాహనను కలిగించునో అట్లే కుటుంబమును ఏ విధముగా నడిపించవలెనో తెలియజేయునట్లుగా ఈ పాఠమునందు రూపొందించబడినది.

1. నేను ఇతర క్రైస్తవులతో ఎట్టి సంబంధమును కలిగియుంటిని ?

   ఎ) ఇతర క్రైస్తవులు యేసుక్రీస్తునందు నీ సహోదరులు మరియు సహోదరీలు. వారు ఇతర విషయముల యందు ఏ విధముగా ఉన్నప్పటికిని యేసుక్రీస్తునందు ఉన్న వారు (రక్షింపబడిన వారు మాత్రమే) నీ సహోదర సహోదరీలని గ్రహించవలసి ఉన్నది. అట్లే క్రీస్తు నందు లేని వారు (తప్పి పోయినవారు) వారి ఎట్టివారు అయినప్పటికిని ఆత్మీయముగా వారు నీ సహోదర సహోదరీలు కారు.
   రోమా 8 : 29, 9 : 8 హెబ్రీ 2 : 9–12 యోహాను 3 : 1–3.

   బి) యేసు క్రీస్తు పరిచర్య యందు వారు నీ తోటి జతపనివారు.
   1 కొరింథీ 3 : 5 –10

2. ఇతర క్రైస్తవుల యెడల నాకు గల భాద్యతలు ఏమిటి ?

   ఎ) మనము ఒకరి కొరకు ఒకరము ప్రార్థన చేయవలెను. పౌలు తన అన్ని పత్రికల యందు ఎవరి కొరకు ఆ పత్రిక వ్రాయుచున్నాడో వారి నిమిత్తమై ప్రార్థించి ప్రారంభించినట్లుగా చూడగలము.
   2 థెస్స. 1 : 2–3 2 తిమోతి 1 : 3.

బి) మనము ఒకరికొకరము పరిచర్య చేసికొనవలసి యున్నది.

1. శారీరకముగా : నీ ఆత్మీయ కుటుంబము నందున్న నీ సమీపస్థులకు.
   గలతీ 6 : 10 రోమా 12 : 13.
   అట్లే ఇతర భాగములయందు ఉన్న సంపూర్ణ క్రీస్తు శరీరమందుండు వారికి. అ.కా. 11:27-30.
2. ఆత్మీయముగా : గలతీ 6 : 1-2 రోమా 15 : 1-2 హెబ్రీ 13 : 3.
3. ఒకరి యెడల ఒకరము ఆదరించుచూ క్షేమాభివృద్ధి కలుగజేసికొనవలెను. 1 థెస్స 5 : 11.
4. వినయమైన మనస్సు గలవారమై ఒకరి కొకరు పరిచర్య చేసికొనవలెను.
   ఫిలిప్పీ 2 : 3-4 మత్తయి 20 : 25-28.

3. ఇతర క్రైస్తవుల యెడల నా కర్తవ్యము ఏ విధముగా ఉండవలెను ?

ఎ) 'వారిని ప్రేమించుట' అను ప్రాథమిక కర్తవ్యము కలిగి యుండవలెను.
1 యోహాను 3 : 14-16 1 పేతురు 4 : 8.

బి) వారి యెడల సహనము (ఓర్పు) కలిగి యుండవలెను. రోమా 15 : 5-7.

సి) వారి అవసరతల యందు భాద్యత కలిగి ఉండవలెను. 1 యోహాను 3:17-18 యాకోబు 2:15-16.

డి) ఒకరిని ఒకరము క్షమించు కొనవలసి యున్నది. ఎఫెసీ 4 : 32 కొలస్సీ 3 : 13.

4. ఎ) సహవాసము అనగా నేమి ?

సాధారణమైన అభిరుచులను ఒకరితో మరియొకరు పంచుకొను నిమిత్తమై సమయమును గడుపుటకును,

అనేక కార్యక్రమములను నిర్వహించుటకు క్రైస్తవులు ఒకచోట చేరినచో సాధారణముగా అట్టి సంబంధమును సహవాసము అందుము. ఏది ఏమైననూ నిజమైన సహవాసమునకు ఇది చాలా చిన్నది. నిజానికి సహవాసమునకు ఆలోచనలు, (వస్తువులు) పంపిణీ కాని నిజమైన బైబిల్ సహవాసము ఒక భోజనము కంటెను, కార్యక్రమము కంటెను ఉన్నతమైనటువంటిది. ఒక వ్యక్తి (క్రీస్తును అంగీకరించిన) ఇతర విశ్వాసితో దేవునిని గూర్చిన సంగతులనుపంచుకొనుటయే నిజమైన సహవాసము. ఫిలిప్పీ 1 : 3-6, 2 : 1-2.

బి) నిజమైన బైబిల్ సహవాసము భౌతిక సంబంధమైన సామాజిక స్థితి, స్నేహము, సాధారణఅభిరుచులు, ఆహారము మున్నగు ప్రాముఖ్యమైన వాటితో కూడినది కాదు. కాని వ్యక్తిగతమైన ప్రవర్తనకు ఆత్మీయ అవసరతలతో కూడియున్నది.

1. అణకువ : ఫిలిప్పీ 2 : 3-8.
2. యథార్థత : ఎఫెసీ 4 : 25 2 కొరింథీ 4 : 2.
3. ప్రేమ : యోహాను 13 : 35 గలతీ 5 : 13-15.
4. ఆతిథ్యము : తీతు 1 : 8 అపొ. కార్యములు 2 : 42-47.

సి) నిజమైన సహవాసము ఇతరుల మధ్య ఈ క్రింది విషయములందు కూడ చేర్చబడి ఉన్నది.

1. ప్రార్థన: 2 కొరింథీ 1: 11.
2. విశ్వాసము: రోమా 1: 12.
3. పరిచర్య: 2 కొరింథీ 8: 4 గలతీ 2: 9.
4. శ్రమ: ఫిలిప్పీ 3: 10 1 పేతురు 4: 13, 5: 1.

డి) సిద్ధాంతపరమైన సత్యములు బహు ప్రాముఖ్యమైనప్పటికిని నిజమైన బైబిల్ సహవాసము ఖచ్చితమైన సిద్ధాంత ఒప్పందములపై ఆధారపడిలేదు కాని ప్రభువైన యేసుక్రీస్తు మీదనే ఆధారపడి ఉన్నది.

ఇతర విశ్వాసుల యెడల నీకు ఉండవలసిన సరియైన సహవాసము ముందుగానే దేవునితో వ్యక్తిగతమైన సహవాసము కలిగి యుండుటకు నీవు తిరిగి జన్మింప వలసి యున్నది.

1 యోహాను 1: 3-7 1 కొరింథీ 1: 9-10.

5. ప్రాథమిక ప్రశ్నలు

ఎ) ఇతర క్రైస్తవులు నన్ను బాధపరచినట్లయితే ఏమి చేయవలెను ?

జ. యేసు క్రీస్తు నందు నీ సహోదర సహోదరీలతో నీవు సమయమును గడుపుము. ఎప్పుడైనా దురదృష్టకరముగా ఇట్టివి జరుగవచ్చును. శారీరక సంబంధమైన నీ కుటుంబములో జరుగుచున్నట్లుగానే నేరము, గాయము భేద భావములు సంభవించు సమయము ఉండవచ్చును. అట్టి సందర్భమును ఎదుర్కొనుటకు బైబిల్ గ్రంథము తగినరీతిగా ఖచ్చితమైన సమాధానము అనుగ్రహించును.

అట్టి సందర్భములలో నీవు ఎట్లు స్పందించవలసి యుండును.

1) మొదటగా తప్పిదము చేసిన నీ సహోదరునియొద్దకు వ్యక్తిగతముగాను, నేరుగాను వెళ్ళి నీకును అతనికిని గల భేదాభిప్రాయములను సరిచేసు కొనవలసి యున్నది. మత్తయి 18: 15.
2) స్వతహాగా అట్టిది నిర్ధారించబడనప్పుడు ఒకరిద్దరు సాక్షులను వెంటబెట్టుకొని దానిని సరిచేసి కొనవలసి ఉన్నది. మత్తయి 18: 16 1 కొరింథీ 6: 1-5.
3) ఆ సమస్య ఇంకను తీర్చబడనట్లయితే సంఘము ఎదుటికి దానిని తీసుకొని రావలయును. మత్తయి 18: 17.
4) ఒక సమస్యను పరిష్కరించు కొనుటకు అన్యజనుల (లోకస్థుల) యొద్దకు వెళ్ళకూడదు. కాని క్రీస్తు (సంఘము) శరీరమునందే పరిష్కరించు కొనవలయును. 1 కొరింథీ 6: 6.
5) ఈ సమస్య ఇంకను తీర్చబడనట్లయితే

ఎ) వ్యక్తిగతముగా తప్పును ఒప్పుకొనుము. 1 కొరింథీ 6: 7-8.

బి) ప్రభువైన యేసుక్రీస్తునకు ఆ సమస్యను అప్పగించుము. ఆయన దానిని న్యాయముగా తీర్చును.

1 పేతురు 2: 19-23.

సి) నీ సహోదరుని క్షమించుము. కొలస్సీ 3: 13.

డి) నీ సహోదరుని నిమిత్తమై ప్రార్థించుము. మత్తయి 5 : 43-48 రోమా 12 : 14.

6. నోట్స్ :

## 9వ పాఠము : ఇతర క్రైస్తవులు
## ప్రశ్నావళి

పేరు : -------------------------------- వ॥ -----------------------

చిరునామా : ------------------------------------------------ గ్రామము

------------------------------------------------ మండలము

------------- జిల్లా ----------- పిన్‌కోడ్ ------------- ఫోన్ నెంబరు.

1. ఇతర క్రైస్తవులతో నీకుండదగిన సంబంధమును తెలుపు రెండు ప్రాథమిక తలంపులను వ్రాయుము.
   ఎ)

   బి)

2. ఇతర క్రైస్తవుల యెడల నీకున్న నాలుగు బాధ్యతలను తెలియచేయుము. ప్రతి అంశమును వివరించు వచనమును తెలియచేయుము.
   ఎ)

   బి)

   సి)

   డి)

3. ఇతర క్రైస్తవుల యెడల నీకుండవలసిన నాలుగు దృక్పధములను తెల్పుము. ప్రతి అంశమునకు ఆధారముగా

   ఒక వచనమును వ్రాయుము.

   ఎ)

బి)

సి)

డి)

4. 'సహవాసము' అను పదమునకు అర్థము వ్రాయుము.

5. నిజమైన బైబిలు సహవాసమనగా ----------------------------------------
ప్రాముఖ్యమైన అంశములు కాదుగాని ----------------------------------------
వ్యక్తిగతపు అవసరతలైన ----------------------------------------------
---------------------------------------------------------.

6. ఇతర విశ్వాసులతో నిజమైన సహవాసములో పాల్గొనుటకు ఒక వ్యక్తికి తన క్రైస్తవ జీవితములో అవసరమైన నాలుగు లక్షణములు వ్రాయుము.

ఎ)
బి)
సి)
డి)

7. నిజమైన సహవాసము యందున్న నాలుగు భాగములను తెల్పుము. ప్రతి అంశమునకు ఒక లేఖన భాగము (వచనము) ఆధారముగా చూపుము.

ఎ)
బి)
సి)
డి)

8. తప్పొప్పులను గుర్తించుము.

ఎ) ప్రభువైన యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వము నందు బైబిలు పరమైన సహవాసము ఆధారపడి ఉన్నది.
బి) తప్పి పోయిన వారిలో బైబిలు పరమైన సహవాసము సాధ్యమే.
సి) ఇతర క్రైస్తవులతో సరియైన సహవాసము కల్గియుండుటకు ముందుగానే మనము ప్రభువైన యేసు క్రీస్తుతో సహవాసము కల్గియుండవలెను.

9. నిన్నెవరైన ఇతర క్రైస్తవులు బాధపరచినట్లయితే, దానిని పరిష్కరించుకొనుటకు నీవు తీసికొనదగు మూడు సూత్రములను తెలియచేయుము.

ఎ)
బి)
సి)

10. ఒక సమస్యను నీ సహోదరుడు పరిష్కరించుటకు తిరస్కరించినట్లయిన నీవు చేయవలసిన దేమి ?

11. ఈ పాఠము యొక్క ప్రాథమిక ఉద్దేశ్యమును తెలియ చేయుము.
ఈ క్రింది కంఠత వాక్యములను వ్రాయుము.
ఎఫెసీ 4 : 32 యోహాను 3 : 14-15 1 యోహాను 1 : 7.

అనేక సంఘముల యందు ఈ క్రింది దృక్పథములు కనబడుచూ యుండును.
1. మనము నమ్ముకొనినట్లుగా తలంచని ఇతర క్రైస్తవులతో మనము సఖ్యత కల్గియుండరాదు.
2. ఒక కార్యక్రమపు విందుపై మన సహవాసము కేంద్రీకృతమై యుండాలి.

ఈ పాఠము నందు నేర్పించబడిన బైబిలు నియమముల ప్రకారము ఈ పై విధానములు తప్పు, ఎందువలన ?

ఈ పాఠమునందు గాని, మరి ఏ ఇతర అంశములపై కాని నీకున్న సందేహములు ఇచ్చట వ్రాయుము.